



# తమిళ రాజకీయాలు




1




ఎమ్బీయస్ ప్రసాద్

< $1 Series
Rent / Print


తమిళ రాజకీయాలు
1
ఎమ్బీయస్ ప్రసాద్
< $1 Series
Rent / Print

# తమిళ రాజకీయాలు

## 1

## ఎమ్బీయస్ ప్రసాద్

ఎమ్బీయస్ ప్రచురణలు
హైదరాబాద్

నెల అద్దెకు - రూ॥ 15 లు॥
ప్రింట్‌ఔట్ తీసుకోవడానికి రూ॥ 40 లు॥

# మనవి

గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్‌లో నేను "ఎమ్బీయస్ కబుర్లు" అనే శీర్షిక నిర్వహిస్తూ వుంటాను. నా ఆర్టికల్స్ తాలూకు ఆర్కయివ్స్ వెతుక్కోవడం కాస్త కష్టమైన పనే ! అందువలన నేను వాటిని గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్ సౌజన్యంతో ఈ-బుక్స్‌గా అందించబోతున్నాను. ఇవి పిడియఫ్ ఫార్మాట్‌లో ఈ బుక్స్‌లో లభిస్తాయి. పిడిఎఫ్ కాబట్టి ప్రింటవుట్ తీసుకోవడం కూడా సులభం.

నేను నిర్వహించిన "తమిళ రాజకీయాలు' శీర్షికలో కొన్ని వ్యాసాలను ఈ పుస్తకంలో వెలువరిస్తున్నాను. ఇది మొదటి భాగం. దాదాపు నూరు సంవత్సరాల రాజకీయ చరిత్రను వ్యక్తుల పరంగా, ఆసక్తికరంగా చెప్పాలన్న ప్రయత్నం నాది. ఈ భాగంలో, పెరియార్, అన్నాదురై, కరుణానిధి, ఎమ్జీయార్, రాజాజీ, కామరాజ్ నాడార్‌ల మూలాల గురించి వారి రాజకీయాల గురించి విపులంగా చెప్పాను. కోస్తా, రాయలసీమ ప్రాంతాలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వుండేవి కాబట్టి ప్రకాశం, పట్టాభి, కళా వెంకటరావు ప్రభృతుల గురించి, ఆంధ్రలో నడిచిన బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమం గురించి కూడా రాశాను.

కానీ మనలో చాలామందికి యితర రాష్ట్రాల రాజకీయాలు తెలియవు. గట్టిగా మాట్లాడితే మన రాష్ట్ర రాజకీయాల నేపథ్యం కూడా తెలియదు. చరిత్ర వ్యాసాల్లా రాస్తే ఇవన్నీ కాస్త బోరుగా వుంటాయి. అందుకని సరదా టోన్‌లో కబుర్లలా చెప్పుకుంటూ వచ్చాను.

ఈ రాయడంలో ఏవైనా తప్పులు దొర్లితే ఎవరైనా సూచిస్తే సవరించుకుంటానని మనవి. ఈ పుస్తకంలో ఎందరివో ఫోటోలు వాడుకున్నాను. ఆ యా ఛాయాచిత్రకారులందరికీ ధన్యవాదాలు, నమోవాకాలు.

ఇది ఎంతవరకు మీకు నచ్చిందో తెలియబరచండి. తక్కినవి కూడా అందుబాటులోకి తెస్తాను.

భవదీయుడు

**ఎమ్బీయస్ ప్రసాద్**

mbsprasad@gmail.com

*జనవరి 01, 2012*

# విషయసూచిక


01 'కరుణానిధి అంటే సంస్కృతమా!? అయ్యో,
అనవసరంగా పేరు మార్చుకున్నాను' ! 05

02 ద్రవిడ పార్టీలకు ఆద్యుడు - ఓ వైరుధ్యాల పుట్ట ! 16

03 బ్రాహ్మణవ్యతిరేక ఉద్యమం 22

04 తన ప్రేమకథను నాటకంగా
మలచిన కరుణానిధి 29

05 ఎన్టీయార్‌ను ఆంధ్రా ఎమ్జీయార్ అనవచ్చా? 37

06 రాజాజీ–ప్రకాశం–సత్యమూర్తి–
కామరాజ్ రాజకీయ చతురంగం 56

## ‘కరుణానిధి అంటే సంస్కృతమా !?
## అయ్యో, అనవసరంగా పేరు మార్చుకున్నాను’ !

దేశంలోని యితర రాష్ట్రాల రాజకీయచరిత్ర గురించి రాద్దామని ప్లాను. ప్రస్తుతం జరిగే సంఘటనలను రోజువారీ వ్యాసాల్లోనే ప్రస్తావించవచ్చు. కానీ వాటిని అర్థం చేసుకోవాలంటే గతచరిత్ర తెలియాలి. అది మన పేపర్లు, మ్యాగజైన్లు విపులంగా యివ్వవు. రెండు పేజీల వ్యాసంలో ‘ద్రవిడియన్ రాజకీయాలలో యిలా చేయడం అబ్బురం కాదు’ వంటి వ్యాఖ్య ఏదో చేస్తాడు వ్యాసకర్త. పూర్వాపరాలు తెలియని మనం తలకాయ వూపి వూరుకుంటాం. అందువలన నేను ఒక్కో రాష్ట్రం గురించి రాసుకుంటూ వస్తాను.

తమిళనాడు రాజకీయ చరిత్ర అంటూ తేదీలవారీగా రాసుకుంటూ పోతే చదవడానికి మహా బోరుగా వుంటుంది. ఒక వ్యక్తిని ఆధారం చేసుకుని రాస్తే కథ రసవత్తరంగా వెళుతుంది. ఆ వ్యక్తి కరుణానిధి అయితే మరీ రసభరితంగా వుంటుంది. ఎందుకంటే ఆయన 73 ఏళ్ల రాజకీయజీవితాన్ని తరచిచూస్తే తమిళ రాజకీయాలన్నీ తెలిసిపోతాయి. అంత దీర్ఘమైన యిన్నింగ్స్ వున్న రాజకీయనాయకులెవరూ లేరు. కరుణానిధి పుట్టుకతో మొదలుపెట్టి చెప్పుకు వస్తాను. ఆయనే దీనికి నాయకుడు, ఖలనాయకుడు, ప్రతి నాయకుడు.. ఏది అనుకుంటే అది.

86 ఏళ్ల కరుణానిధి పుట్టినది 1924లో, తంజావూరు జిల్లాలోని తిరుక్కువలై అనే వూళ్లో. వాళ్ల కులం ఇసై వెల్లాల కులం. (మిగతా ఏ రాష్ట్రం గురించైనా రాసినపుడు కులప్రస్తావన అవసరం పడకపోవచ్చు గానీ తమిళనాడులో అడుగడుగునా కులం గురించి వస్తూనే వుంటుంది. కులం గురించి, నాటకాల గురించి, సినిమాల గురించి వదిలేసి తమిళ రాజకీయ చరిత్ర రాయమంటే రాయడం ఎవడి తరమూ కాదు.) ఇసై అంటే సంగీతం. వెల్లాలలు రైతులు. వీరు డోలు, సన్నాయి వాయించేవారు. మంగలి కులంవారు

సాధారణంగా యివి వాయిస్తారు కాబట్టి కరుణానిధి మంగలికులస్తుడని కొందరు అనుకుంటారు కానీ అది నిజం కాదు.

తంజావూరు ప్రాంతంలో ఇసై వెల్లాలలే వాయిస్తారు, అదీ దేవుడి గుడిలో. వీళ్లని దేవదాసీ కులం అని కూడా అంటారు. కర్నాటకలో దేవ అడిగ (అడిగ అంటే దాసుడు), లేదా మొయిలీ అంటారు. వీరప్ప మొయిలీ కూడా ఆ కులస్తులే. గాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి తల్లిది, వీణ ధనమ్మాళ్ , అందాల హీరోయిన్‌లు టి ఆర్ రాజకుమారి (చంద్రలేఖ), ఇ వి సరోజ (ఇద్దరు మిత్రులు) శ్రీప్రియ (వయసు పిలిచింది) – వీరందరూ ఆ కులస్తులే. వాళ్లెవరూ పైకి రావడానికి ఆ కులంకార్డు వాడుకోలేదు కానీ అది పెట్టుకుని కరుణానిధి సంగీత వాయిద్యం ఏదీ నేర్చుకోకపోయినా తక్కినవాళ్ల బాజా బజాయించారు. అది బిసి (వెనుకబడిన కులం) లోకి వస్తుంది కాబట్టి బిసిలను సమీకృతం చేసి నాయకత్వం వహించడానికి ఆ కులం ట్యాగ్ భలే పనికి వచ్చింది.

'ఎం. కరుణానిధి'లో ఎం. అతని తండ్రి పేరు ముతువేల్‌ను సూచిస్తుంది. అతని తల్లి పేరు అంజుగమ్. తను ముఖ్యమంత్రి అయ్యాక తల్లి పేరును తెగప్రచారంలోకి తెచ్చాడు. ప్రభుత్వపరంగా పెట్టిన పాఠశాలలకు అంజుగమ్ అనే పేరు పెట్టాడు. దీన్ని ఎంజీయార్ కాపీ కొట్టాడు. తను ముఖ్యమంత్రి అయ్యాక పెట్టిన స్కూళ్లకు, సంస్థలకు 'సత్యా' అని (ఎంజీఆర్ తల్లి పేరు సత్యభామ) అని పెడుతూ పోయాడు. (మన దగ్గర యింత అన్యాయం లేదు పాపం). కరుణానిధి తండ్రి యిద్దరు భార్యలు పోయాక అంజుగమ్‌ను కట్టుకున్నారు. కొడుకు పుట్టాలని మొక్కుల మీద మొక్కులు మొక్కారు. చివరకి మగపిల్లవాడు పుట్టాడు. స్థానికంగా వున్న గుడిలోని దేవుడు దక్షిణామూర్తి పేరు పెట్టారు.

పెరిగి పెద్దవాడయి పెరియార్ బోధనలు తలకెక్కి నాస్తికుడయిన కరుణానిధికి యీ పేరు



**కరుణానిధి తల్లి అంజుగమ్**



ఎంజీఆర్ తల్లి సత్యభామ

దరిమిలా నచ్చలేదు. దక్షిణామూర్తి అనే దేవుడి పేరు మార్చేసుకుని 'కరుణానిధి' అనే కొత్త పేరు పెట్టుకుని ఆ పేరుతోనే రచనలు సాగించి, చాలా పేరు తెచ్చుకున్నాడు. అయితే యీ పేరుతో ఓ చిక్కు వచ్చిపడింది. పెరియార్ బోధనలలో హిందీ వ్యతిరేకత, సంస్కృతవ్యతిరేకత కూడా ముఖ్యమైనవే. కరుణానిధి అని పేరు పెట్టుకునేటప్పుడు అవి రెండు సంస్కృతపదాలు కలిసిన మాట అని పాపం అతనికి తెలియదు. ఆ మాటలు తమిళంలో కూడా చొచ్చుకుపోయాయి. (కరుణై, నిది అంటారు.)

తర్వాత ఎవరో చెప్పారు. నీ పేరు సంస్కృతపదంరా బాబూ అని. అప్పటికే తమిళభాషను శుద్ధంగా వుంచాలని సంస్కృతంలోనుండి తమిళంలోకి వచ్చి చేరిన ష, హ వంటి అక్షరాలు తొలగించే పనిలో వున్నారు పెరియార్, ఆయన శిష్యులు. ఆర్ముగం, చంద్రశేఖరన్ వంటి పేర్లు మార్చేసుకుని 'నెడుంజెళియన్' 'మదిఅళగన్' వంటి తమిళపేర్లు పెట్టేసుకుంటున్నారు.

కరుణానిధి కూడా ఏదో చేయాలని అదే అర్థం వచ్చే తమిళపదాలను కూర్చి కొత్త పేరు పెట్టుకున్నారు – 'అరుళ్‌సెల్వం' అని. (తెలుగులో అయితే 'జాలికుప్ప' అని పెట్టుకోవలసి వచ్చేది). కానీ ఈ పేరు క్లిక్ కాలేదు. కరుణానిధి అనే పేరు బాగా పాప్యులర్ అయి కూర్చుంది. ఇక గత్యంతరం లేక కరుణానిధి ఆ సంస్కృతం పేరుతోనే బతకడానికి రాజీపడ్డారు.

ఇక మాతృభాష గురించి. కరుణానిధి మాతృభాష తెలుగే. ఐదో క్లాసు సర్టిఫికెట్‌లో మాతృభాష తెలుగు అని రాసుకున్న డాక్యుమెంట్‌ను సుబ్రహ్మణ్యం స్వామి యీ మధ్య సంపాదించారు. కరుణానిధి, ఎంజీయార్‌ల మధ్య గొడవలు వచ్చినపుడు 'ఎక్కణ్నుంచో వచ్చిన మలయాళీ..' అని కరుణానిధి అనుచరులు అతన్ని ఎద్దేవా చేస్తే ఎంజీయార్ ఒళ్లుమండి 'ఆ మాటకొస్తే కరుణానిధి తెలుగు కాదా..' అన్నారు. వాళ్లిద్దరూ ఒకప్పుడు మంచిమిత్రులు కాబట్టి ఒకరి సంగతి మరొకరికి బాగా తెలుసు.

తంజావూరులో తెలుగువాళ్లు పుష్కలంగా వున్నారు. తెలుగు కుటుంబాలు యిప్పటికీ వున్నాయి. కరుణానిధి మాతృభాష తెలుగే అయినా పెరిగినది, సేవ చేసినది మాత్రం

తమిళభాషకే. అందుకని అతను తెలుగువాడైనా కాకపోయినా మనకు పెద్ద తేడా ఏమీ పడదు. అయితే తమిళుల్లో మాత్రం కరుణానిధి యింట్లో తెలుగు మాట్లాడతారా? లేదా? అన్నది పెద్ద చర్చనీయాంశం.

కరుణానిధి చక్కటి తెలుగు మాట్లాడతారని ఆయనతో స్వయంగా తెలుగులో మాట్లాడినవారు నాకు చెప్పారు. ఆయన మొదటి భార్య, రెండవ భార్య యిద్దరూ తలిదండ్రులు ఎంపిక చేసినవారే. సహజంగా వారి కులంలో వారినే, వారి భాషాకుటుంబానికి చెందినవారినే కోడలిగా చేసుకుంటారు. అందువలన కరుణానిధి కుటుంబసభ్యులు తెలుగులో మాట్లాడుకున్నా ఆశ్చర్యమేమీ లేదు. మూడో భార్య (కనిమొళి తల్లి) మాత్రం ఆయన స్వయంగా ఏరికోరి చేసుకున్నవారు. ఆవిడ తమిళులు కావచ్చు. తెలియదు. కరుణానిధి మాతృభాష ఏదైనా మనకు ఒరిగేది ఏమీ లేదు. ఆయన తెలుగుకి ఒరగబెట్టినదీ ఏమీ లేదు. చేసినదంతా తమిళానికే చేశారు. అందువలన మనకు ఆ చర్చ అనవసరం.

కరుణానిధి సోదరీమణులు యిద్దరు – షణ్ముగ సుందరి, పెరియనాయకి. షణ్ముగసుందరికి యిద్దరు కొడుకులు మారన్ (మురసొలి మారన్‌గా ప్రసిద్ధులు, కేంద్రమంత్రి చేశారు). సెల్వన్ (మురసొలి సెల్వన్ అంటారు. ఈయన భార్య సెల్వి కూతురు ఎళిలరసి). మురసొలి మారన్ కరుణానిధికి అత్యంత యిష్టుడైన మేనల్లుడు, అనుచరుడు. ఈయన భార్య మల్లిక. ఇద్దరు కొడుకులు (కళానిధి, దయానిధి) కూతురు అన్బుగరాశి. కళానిధి, దయానిధిలు సన్ టివి పెట్టారు. కళానిధి 'రోబో' సినిమా కూడా తీశారు. దయానిధి ప్రస్తుతం కేంద్రమంత్రి, 2 జి స్పెక్ట్రమ్ కేసులో యిరుక్కుని వున్నారు ఎన్నాళ్లు ఆ పదవిలో వుంటారో తెలియదు. వీళ్లిద్దరికీ కరుణానిధి తాత వరుస (నాయనమ్మ సోదరుడు కాబట్టి). ఇక రెండవ సోదరి పెరియనాయకికి అమృతం, స్వర్ణం అని యిద్దరు పిల్లలు. వారి గురించి పెద్దగా తెలియదు.

చాలా మొక్కులు మొక్కాక కరుణానిధి పుట్టారు కాబట్టి అనేక గుళ్లకు తీసుకెళ్లి తలనీలాలు యిప్పించారు. ఐదవ తరగతి వరకు కరుణానిధికి, గుండు, చెవిపోగులు వుండేవి. ఆరోక్లాసుకి వెళ్లాక కరుణానిధి గుండు కొట్టించుకోనని మొండికేసి, చెవిపోగులు కూడా పీకేసుకున్నాడు. తెలివైనవాడే కానీ స్కూలంటే ఆపేక్ష ఏమీ వుండేది కాదు. హరిజన కుర్రవాళ్లతో తిరగడం, అల్లరి చేయడం, ఎదిరించి మాట్లాడడం అవన్నీ చూసి తిరువారూర్‌లో స్కూలు హెడ్మాస్టరు ఆరో తరగతిలో ఎడ్మిషన్ యివ్వను పొమ్మన్నాడు. "నువ్వు యివ్వకపోతే గుడి ఎదురుగా వున్న చెరువులో మునిగి చచ్చిపోతాను" అని బెదరించాడు కరుణానిధి. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది మరి! అంత చిన్న కుర్రాడు యింతలా బ్లాక్‌మెయిల్ చూసి నిర్ఘాంతపోయిన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=588**